# క్రొత్త జన్మ

## (The New Birth)

**పాఠ్యోద్దేశం:** క్రీస్తునందున్న దేవుని రాజ్యాన్ని చూడాలంటే ఒకడు తప్పకుండా "తిరిగి జన్మించాల"ని, మరియు మనం సిలువయందు విశ్వాసముంచి, క్రొత్త నిబంధనను అంగీకరించి, పాపక్షమాపణ కోసం క్రీస్తుతోపాటు నీళ్ళలో బాప్తిస్మం పొందినప్పుడు మాత్రమే దేవుడు దానిని జరిగించగలడని చూపించుట.

## ఉపోద్ఘాతం

"లోకం" మరియు "క్రీస్తునందు" అనే ఈ రెండు పదాలు పదయుగళాన్ని లేక జంటపదాల్ని ఏలాగు యేర్పరచుతాయో అలాగే లేఖనాలలో చాలా పదాలు రెండు పదాల రూపంలో కనిపిస్తాయి. క్రొత్త జన్మను గూర్చిన అధ్యయనానికి అవి మూలాధారం. ఉదాహరణకు, "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను" అని పౌలు కొలొస్స. 1:13లో చెప్పాడు. అంధకార సంబంధమైన అధికారం మరియు దేవుడు ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యం అనేవి పరస్పరం వ్యతిరేకించుకొనే రెండు పరిధులు. అంధకార సంబంధమైన అధికారానికి బలైపోయిన వారు దేవునిరాజ్యాన్ని చూడ గోరిన యెడల క్రొత్తజన్మ వారికి ఆవశ్యకం (యోహాను 1:12,13). **విడుదల** చేసెను లేక **బదిలీ** చేయబడెను అనే క్రియా పదం క్రొత్త జన్మలో జరిగింపబడిన చలనాన్ని సూచిస్తుంది.

మనం క్రొత్తగా జన్మించితేనేగాని దేవుని రాజ్యాన్ని చూడలేమని యేసు చెప్పాడు (యోహాను 3:3-8). ఈ వచనములోను అలాగే ఏడవ వచనములోను కనుగొనబడిన రీతిగా "జన్మించుట" అనే మాట **జెన్నావో** అనే గ్రీకుపదం నుండి తర్జుమా చేయబడింది మరియు కనుట లేక అంకురింపచేయుట అని దాని భావం. "తిరిగి" అనేమాట **అనాథెన్** అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది మరియు, "పైనుండి" అని దానిభావం. యేసు బయలుపరిచినదాన్ని, పరిధులను గూర్చి పౌలు చెప్పిన పదయుగళాన్ని మనం వినియోగించటం ద్వారా ఒక విషయాన్ని అర్థం చేసుకోగలము. అదేమంటే కాలంలో ఇప్పుడు అంధకార సంబంధమైన అధికారంలోనున్న **ప్రజలను ఒక శక్తి పైనుండి** కని, తాను ప్రేమించిన కుమారుని యొక్క రాజ్య నివాసులుగా చేసాడు. అపొస్తలుడైన పేతురు **ఎనాజెన్నావో** అనే గ్రీకు పదం వాడినాడు. దానిని "తిరిగి జన్మించినవార"ని తర్జుమా చేయవలసివుంది. ఎందుకంటే, క్రొత్తగా కనుటయని ఈ మాటకు భావం. **శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా** అక్షయ బీజము నుండి అది సంభ విస్తుందని అతడు చెప్పాడు. "మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్ర పరచుకొనినవారైయుండి ... ప్రేమించుడి" అని కూడ అతడు ఇదే వచనంలో చెప్పాడు.

> *మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవునివాక్య మూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదరప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచు కొనినవారైయుండి, యొకనినొకడు హృదయ పూర్వకముగాను మిక్కటము గాను ప్రేమించుడి. (1 పేతురు 1:22,23).*

పై నుండి లేక క్రొత్తగా దేవుడు ఎవర్ని కంటాడు? యేసు రక్తంచేత ఎవరి ఆత్మలు కడగబడ్డాయో వారిని కంటాడని చెప్పటం సరియైన జవాబు. ఎవరి ఆత్మల్ని దేవుడు శుద్ధీకరిస్తాడు? మారుమనస్సు పొందిన పాపులను అనేది బైబిలు సమాధానం. అసలు సంగతి ఏమంటే క్రొత్త జన్మలో సంభవించే ప్రక్రియలలో సన్నిహిత సంబంధం ఉండేవి చాలా వున్నాయి. ఎవరు మారుమనస్సు పొందగలరు? యేసు వాక్యంలో ఎవరికి విశ్వాస ముందో వారు మాత్రమే మారుమనస్సు పొందగలరు. ఈ క్రింది లేఖనాలు నూతనజన్మ ప్రక్రియని ప్రకటింప బడిన వాక్యానికి ముడిపెడుతున్నాయి. *కాగా వినుట వలన విశ్వాసము కలుగును వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును. రోమా. 10:17.* క్రింది లేఖనము ప్రక్రియను మరో వైపు త్రిప్పి, మనల్ని పిలుపు మరియు విశ్వ సించుట అనే ప్రక్రియలగుండా తీసుకెళ్లి చివరిగా ప్రకటించబడుతున్న వాక్యము యొద్దకు తీసుకు వెళుతుంది.

> *వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు? రోమా 10:14.*

నూతన జన్మ ప్రక్రియలు ఈ విధంగా ఉన్నాయి: ప్రకటించుట లేక దేవుని వాక్యమును వినుట -వినిన వారి విషయంలో విశ్వాసం --మారుమనస్సు -- నీళ్ళలో బాప్తిస్మం. దీనికి ప్రత్యామ్నాయ ప్రక్రియలు బైబిల్లో ఏవీ అనుగ్రహించబడలేదు. చివరిగా, సాతాను లోకంలోని పాపుల పాపాలను దేవుడు క్షమించి వారిని నూతనంగా లేకపైనుండి కనగలుగునట్లు విశ్వాసం మరియు మారుమనస్సు అనే వాటిని పుట్టించ టానికి ఏమి ప్రకటింపబడాలి? అని మనం తప్పక అడగాలి. ఈ పాఠంలో మనం చర్చించబోవు ప్రక్రియలు ఇవే. ఈ ప్రక్రియలు ముందుగా వేరువేరుగా చర్చించబడ తాయి. ఆ మీదట వాటినన్నింటిని మనం ఏకం చేస్తాము. మన యుగానికి సంబం ధించిన ఓ దృగ్విషయాన్ని ఇది బయలుపరుస్తుంది మరియు "ముసలివాడైన మనుష్య డేలాగు జన్మించగలడు?" అని నీకొదేము అడిగిన ప్రశ్నకు జవాబిస్తుంది (యోహాను 3:4).

మత సంబంధమైన పారంపర్య ఆచారాలు పూర్వీకుల నుండి అందింపబడుతూనే ఉన్నాయి. క్రొత్త జన్మ అనే ఈ అంశాన్ని అవి ఎంతగానో గందరగోళం చేసాయి. బైబిల్లో చెప్పబడిన క్రొత్త జన్మ సంభవించటానికి అవసరమైన ప్రక్రియలను గూర్చిన సత్యాన్ని గ్రహించటానికి ప్రతి ఒక్కరు లేఖనాల్ని

వ్యక్తిగతంగా పరిశీలింప వలసినంతగా ఈ అంశం గందరగోళం చేయబడింది. ఈ పాఠం చాలపెద్దదిగా వుండినందున, మనం చదువుకోవటానికి అనువుగా వుండేటట్లు నాలుగు భాగాలుగా దీన్ని విభజించు కొందాం. అంశాలు ఈ క్రింది విధంగా వుంటాయి.

ఒకటవ భాగము : క్రొత్తజన్మ సంభవించటానికి ఏమి బోధింపబడాలి?

రెండవ భాగము : మారుమనస్సు

మూడవ భాగము : పాపక్షమాపణ

నాల్గవ భాగము : సంగ్రహ వివరణ



# క్రొత్త జన్మ సంభవించటానికి ఏమి బోధింపబడాలి?

## (What Should be Preached to Accomplish the New Birth?)

### పాఠము

ప్రశ్న రూపంలో ఉన్న మన అంశంతో మనం వ్యవహరించాలంటే మరో ప్రశ్న మనం తప్పక అడగాలి. **సువార్తికుని సందేశం దేనిని తప్పక నెరవేర్చాలి?** వాస్తవానికి, క్రొత్త జన్మను సంభవింపచేయగల శక్తి ఆ సందేశానికి ఉండవలసి వస్తే రెండు లక్ష్యాల్ని అది సాధింపవలసివుంది. మొదటిగా, లోకంలోని పాపులు జీవించే జీవపు నాణ్యతకి వేరుగా ఉండే దేవుని రాజ్యములోని జీవపు నాణ్యత యొక్క విలువ విషయంలో పాపులు తమ మనస్సులను మార్చుకోవాలి. తమ ప్రస్తుత జీవితాలను గూర్చి పాపులు తమ మనస్సుల్ని మార్చుకోగలుగుటకు ముందే క్రియాశీలకమై దేవుని రాజ్య వాస్తవికత మరియు దానియందలి జీవం (జోయే - ZOE) అనువాటిని పాపులు తప్పక అర్థం చేసుకోగలగాలి. అంటే వారు విశ్వాసాన్ని వృద్ధిచేసుకోవాలి. ఆ మీదట మారుమనస్సు పొందాలి (అపొ. కార్య. 17:30). ప్రజలు తమ స్వాభావిక అవసరతలను తీరుస్తాయని నమ్మే వాటియందు మాత్రమే విశ్వాసమును కలిగి యుంటారు (మత్తయి 6:33). కొన్ని హెచ్చైన అవసరతలను గూర్చిన నిరీక్షణ మనల్ని సంతృప్తిపరుస్తుంది (మత్తయి 6:25; రోమా 2:7). ప్రకటించబడిన వాక్యము యొక్క మరొక లక్ష్యము ఏమిటంటే తమ పాపముల విషయములో మారుమనస్సు పొందిన వారిని శుద్ధి చేయటమే గనుక వారు అపరాధము నుండి విడుదల కలిగియుంటారు (1 కొరింథీ. 1:30; 6:11; హెబ్రీ. 9:14).

పైన చెప్పబడిన క్రమంలోనే ఈ లక్ష్యాలు సువార్తికుని ద్వారా సాధింపబడవలసి వుంది. విశ్వాసం మరియు మారుమనస్సు అనేవి మానవునియొక్క పాత్ర అయినందున, మనం సత్యసువార్తనే ప్రకటించినను ఒకొక్కప్పుడు ఆ సువార్త వినువారినిబట్టి శక్తిహీనం కాగలదని మనం చూడవచ్చు (హెబ్రీ.4:2; 1 థెస్స. 2:13). ఒక పాపిని రక్షించటానికి సువార్తే దేవుని ఏకైక శక్తియని అపొస్తలుడైన పౌలు చెప్పాడు.

> *సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతి వానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది* *రోమా. 1:16.*

క్రైస్తవ యుగారంభంలో వారు బోధించిన సందేశం కొరకు లేఖనాల్ని పరిశీలించు చుండినపుడు మనం చెప్పుకొనిన రెండు లక్ష్యాలను (మారుమనస్సు మరియు బాప్తీస్మము) మన మనస్సులలో ఉంచుకోగోరుచున్నాం. దేవుని నుండి వేరుచేయబడిన పాపులకు సందేశము ప్రకటింపబడవలసి ఉన్నందున, ప్రకటించటానికి మనం ఏ సందర్భం నుండి సందేశాన్ని ఎన్నుకుంటామో ఆ సందార్భాన్ని తప్పక మనం ఎరుగ గోరాలి. లోక పరిధిలోని వారికి సువార్త ప్రకటింపబడిన సందర్భాలు అపొస్తలుల

కార్యములు గ్రంథంలో చాలా ఉన్నాయి. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయం లోని సంఘటనలకు పూర్వం ఎవరైనా తిరిగి జన్మించినట్లు మనకు దాఖలాఏదీ లేదు. యేసు యొక్క రక్తం చిందింపబడక పూర్వం అబ్రాహాము, మోషే, నీకొదేము తుదకు సిలువ మీద దొంగ కూడ అవసరమైన శుద్ధీకరణ మాత్రమే కలిగి ఉండిరి.

పరిశుద్ధాత్మ నడిపింపు క్రిందున్న అపొస్తలులచే ప్రకటింపబడిన సందేశం దావీదుచే ప్రవచింపబడినట్లుగానే పునరుత్థానుడైన క్రీస్తును ప్రప్రథమంగా దేవునిరాజ్య సింహాసనంపై చూపించింది.

*మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢీగా తెలిసికొనవలెనని చెప్పెను. అపొ. 2:36.*

శ్రోతలలో కొంతమంది, నజరేయుడైన యేసే వాగ్దానము చేయబడిన క్రీస్తని గ్రహించినప్పుడు, వారు పాపముతో తమకున్న సమస్యను గూర్చి ఏమి చేయాలో అడిగారు. పేతురు మారుమనస్సు పొందమని గట్టిగా చెప్పాడు. ఆ తరువాత పాప క్షమాపణ నిమిత్తం అతడు యేసు నామములో బాప్తిస్మమును తెలియజేసాడు. ఈ ఉపదేశక్రమాన్ని నమ్మి విదేయులైనవారు పరిశుద్ధాత్మ యొక్క సహవాసము అనే వరమును ఆనందించే ఆధిక్యత గలవారవుతారు (రోమా 6:17,18; అపొ. కార్య. 5:32; 2 కొరింథీ. 13:14).

*పేతురు - మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను. అపొ. కార్య. 2:38,39.*

సాతాను శక్తి క్రింద ఉన్న లోక పరిధిలో ఉన్నవారి సంఖ్య నుండి తీసివేసి "క్రీస్తునందున్న" వారి సంఖ్యకు వారిని దేవుడు చేర్చగలుగుటకు పూర్వం ప్రకటింపబడిన సందేశానికి ప్రజలు స్పందించవలసివుంది (అపొ. కార్య. 2:47). ప్రభువుగా మరియు తమ పాపపరిహారార్థ బలిగా ఉండబోవు యేసుక్రీస్తుతో వారు చేయదలచుకొన్నదేదో దానిని నిర్ణయించుకోవాలి. పాపులు సాతానును వెంబడించటం మానివేయ నిర్ణ యించుకొని, యేసును తమ ప్రభువుగా ఉండనిచ్చినప్పుడు వారు **మారుమనస్సు పొందినారు**. ఒక పాపి యొక్క మారుమనస్సు అనేది అతని లేక ఆమె ఫలించే ఫలములో బయలుపరచబడుతుందని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పెను (లూకా 3:8). మరొక మాటలో చెప్పాలంటే, వారు మారుమనస్సు పొందినదానికి సంబంధించి వారి ప్రవర్తన గనుక మారకపోతే, వారు హృదయము నుండి మారుమనస్సు పొందలేదని అర్థము (2 కొరింథీ. 7:10). వారి బాప్తిస్మము వారి క్రొత్త జన్మను నిశ్చయించదు (1 పేతురు 3:21). దేవుని స్మృతి నుండి పాపక్షమాపణను పాపులు పొంద నిశ్చయించు కొనిన యెడల యేసు రక్తము చేత శుద్ధీకరింపబడుటకు వారు **నీళ్లలో తప్పక బాప్తిస్మం పొందాలి**. (అపొ. కార్య. 8:34-39; రోమా 6:3,4). అపొస్తలుల కార్యముల గ్రంథ మంతటా ప్రకటింపబడిన సువార్త సందేశం ఈ రెండు లక్ష్యాల్ని సాధించటానికే బోధింపబడింది.

ప్రకటింపబడిన సందేశం ద్వారా మాత్రమే విశ్వాసం కలుగుతుంది. కాబట్టి, అర్థవంతమైన రీతిలో సందేశం ప్రకటింప బడాలి. వినువారు దేవుని రాజ్యాన్ని అర్థం చేసుకొన్న తరువాత, ఆత్మీయ వాస్తవాల యందు వారు విశ్వాసం కలిగి ఉండగలరు. మరియు **తమ విశ్వాసానికి వారు విధేయులౌతారు** (అపొ. కార్య. 6:7; రోమా. 1:5;16:26; 1 కొరింథీ. 4:20). ప్రజలు ఆజ్ఞలకు విధేయులుకారు. కాని, తమ విశ్వాసానికే వారు విధేయులౌతారు తత్ఫలితంగా, ప్రకటింపబడిన సందేశం ద్వారా ఏది చిత్రించబడిందో, వారేది గ్రహించారో దానియందు మాత్రమే పాపులు విశ్వాసముంచగలరు. విశ్వాసం అంటే నిరీక్షింపబడువాటి నిజస్వరూపం మరియు అదృశ్యమైనవి ఉన్నవి అనటానికి ఋజువై ఉన్నందున, యేసుక్రీస్తు రాజుగావున్న దేవునిరాజ్యాన్ని పాపులు చూడవలసి వుంది (హెబ్రీ. 11:1). దేవుని కుమారులు మరియు కుమార్తెలు కొరకైన ఒక ఆత్మీయ ఎదుగుదల కార్యక్రమమందు వారు తమ్మును తాము ఆయన రాజ్యములో చూసుకొన వలెను (2 కొరింథీ. 6:18). అలాగే సాధారణ నీట మునక ద్వారా తమ పాపములను దేవుని మనస్సులో నుండి తొలగించుకొనే విధానాన్ని మరియు మనస్సాక్షి నుండి దోషమును తొలగించుకొనే విధానాన్ని కూడా వారు చూడాలి. యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళిన తదుపరి మొదటి పెంతెకొస్తు పండుగ నాడు సందేశం ప్రకటింపబడి నప్పుడు, సందేశాన్ని విన్న వారంతా విశ్వాసముంచలేదు కాని మూడువేల మంది మాత్రం విశ్వాసముంచారు. ఆ రోజు వారికి ప్రకటింపబడిన ఉపదేశ క్రమానికి హృదయ పూర్వకంగా లోబడ్డారు (రోమా. 6:17).

అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలో ఏం సంభవించిందో అదే గ్రంథం అంతటా పునరావృతమైంది. పరిశుద్ధాత్మ చేత దైవిక నడిపింపు నేరుగా ఉండిన సమయ మది. ప్రకటింపబడిన సందేశం ఎల్లవేళలా దత్తపుత్రులుగా దేవుని రాజ్యంలో జీవాన్ని మరియు యేసుక్రీస్తును వారి ఏకైక పాపపరిహారార్థ బలిగా వినువారికి అనుగ్రహించింది (అపొ. కార్య. 5:20; 8:12,35; 15:7-9). ఫలితంగా ప్రతి సందర్భంలోను నమ్మిన వారు మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందారు (అపొ. కార్య.3:19; 8:35,36; 16:15, 31-33). మనం జ్ఞాపకం చేసుకోవలసిన విషయమేమంటే, ఈ రెంటిలో (మారు మనస్సు, బాప్తిస్మం) ఒకటి లేకుండా మరొకదాన్ని మనం పొందలేము. మరియు మారుమనస్సు ముందుగా వస్తుంది. అంటే, **పాపక్షమాపణను పొందుటకు పూర్వందేవుని రాజ్యంలోని జీవనవిధానాన్ని మనం తప్పక అంగీకరించాలి**. విశ్వాసం మరియు మారు మనస్సు అనేవి మాత్రమే పాపక్షమాపణను సాధించవు. పాపక్షమాపణ కోసం అపొస్తలు డైన పౌలు కూడ బాప్తిస్మం పొందవలసి వచ్చింది (అపొ. కార్య. 22:16).

మంచినేలలో సరియైన సందేశం విత్తబడినపుడు క్రొత్త జన్మ సంభవిస్తుంది (లూకా 8:11). ఒకని హృదయం మంచిదే అయినా, సందేశం తప్పుగా గాని, అసంపూర్ణంగా గాని ఉంటే క్రొత్త జన్మ సంభవించదు. కాబట్టి తిరిగి జన్మించి ఉండని వారితో పరిశుద్ధాత్మ పనిచేయడు. పాపము, మరణము నుండి రక్షణను గూర్చిన సంపూర్ణ సందేశాన్ని విని యుండని ఒక సమూహాన్ని గూర్చి తెలిసికోవాలంటే దయచేసి అపొస్తలుల కార్యములు 19:1-7 చూడండి. వారు దేవుని రాజ్యమును గూర్చిన సంపూర్ణ సువార్తను విన్నప్పుడు దానికి విధేయులు కావటానికి వారు సంకోచించలేదు. వారు క్రొత్తజన్మ పొందుటకు మంచి ఉద్దేశాలు సరిపోవని వారికి తెలుసు.

అపొస్తలుల కార్యములలోని సువార్తికుల చేత దేవుని రాజ్యము ప్రకటింపబడి నపుడు వారు తమ సందేశాన్ని దేవుని రాజ్యముతోను మరియు ఇశ్రాయేలీయులతోను సంబంధింపచేయటానికి జాగ్రత్తపడిరని మనం గమనింపవలసి వుంది. అపొస్తలుల కార్యములు మూడవ అధ్యాయంలో అబ్రాహాము, మోషే, దావీదు అనువారితో యేసును యుక్తమైన రీతిలో సంబంధింప చేయుట ద్వారా వారు దీనిని చేసారు. భౌతికమైన యెరూషలేమునకు గాక పరలోక సంబంధమైన యెరూషలేమునకు వారు యేసును సంబంధింపజేసారు. గలతీ. 4:21-31లో గలతీయుల కీయబడిన పౌలు యొక్క రూపకాలంకారము మరియు అపొస్తలుల కార్యములు 3:11-16లో ఉన్న పేతురు ప్రసంగాన్ని దయచేసి చదవండి. ఈ రెండు లేఖన భాగాల్ని, అలాగే రోమాపత్రిక పదకొండవ అధ్యాయంలో రోమీయులకు పౌలు చెప్పిన దానిని మనం అర్థం చేసుకొంటే మానవ ప్రమేయానికి సంబంధించి దేవుని రాజ్య కొనసాగింపు బైబిలు గ్రంథమంతటా ఉండినట్లు గ్రహించగలం. అపొస్తలుల జీవితకాలంలోనే దేవునిరాజ్యం వస్తుందని క్రీస్తు చెప్పినపుడు, ఆయనే దైవిక రాజుగా పాలించు మానవ ప్రమేయమైన దేవుని రాజ్యం అనే భావంలో ఆయన చెప్పటం జరిగింది (మార్కు 9:1).

పాత నిబంధనలో దేవుడు రాజుగా ఉండిన **మానవప్రమేయాన్ని** మనం చూసాము అలాగే, సొలొమోను కూడ మానవప్రమేయమైన దేవునిరాజ్యానికి రాజుగా ఉండటం చూసాము (1 సమూ. 8:7; 1 దిన. 28:5). ఇప్పుడు యేసుక్రీస్తును రాజుగా చూస్తు న్నాము. అయితే ఆయన పాలించేది అన్ని యుగాల్లో ఉండిన దేవుని రాజ్యాన్నే, రాజుగా యేసు పరలోకంలో, భూలోకంలో సర్వాధికారాన్ని కలిగి వున్నాడు మరియు లోకంలోని సాతాను రాజ్యంలో నుండిన దేవుని బిడ్డల్ని మరల తన వారిగా చేసుకుంటు న్నాడు (యోహాను 12:31). యేసురాజ్యం లోక పరిధికి సంబంధించింది కాదు. కానీ, తన యొక్క పౌరులను సంపాదించుకోటానికి ఇదే ఆధారం (యోహాను 18:36,37). దేవుని కుడిపార్శ్వాన రాజుగా యేసు తన స్థానాన్ని అలంకరించక పూర్వం అపొస్తలులకు ఆయన ఆజ్ఞ ఇచ్చాడు. సమస్త జనులను శిష్యులుగా చేయటమే ఆ ఆజ్ఞ (మత్తయి 28:19). శిష్యుడు అంటే నేర్చుకొనేవాడు తన బోధకుని వెంబడించి, అనుకరించేవాడు.

*మరియు - మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మని వానికి శిక్ష విధింపబడును. మార్కు 16:15,16.*

"యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నద"ని లూకా 24:47 నందు మనము చదువగలము మరియు "మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక" అని గలతీ. 1:8లో చదువు చున్నాము. ఆజ్ఞనిచ్చిన యేసుక్రీస్తు కంటే తన కోసం పనిచేసే సువార్తికులను మన తరములో సాతాను ఎక్కువగా కలిగి ఉండటం సాధ్యమేనా (2 కొరింథీ. 11:12-15)? **అబద్ధ ప్రవక్తలు** క్రీస్తును ప్రకటిస్తున్నామని చెప్పుకుంటున్నారు. కానీ వారు క్రీస్తు యొక్క ఆజ్ఞను తృణీకరిస్తున్నారు. పాపక్షమాపణ నిమిత్తం వారు బాప్తిస్మం ఇవ్వటం లేదు. సువార్తికులందరికీ అపొస్తలుడైన పౌలు ఓ మంచి ఉదాహరణ. తాను చూచిన దానిని, విన్నదానిని ప్రకటించాడు. మరియు తాను చూచిన దానికి, విన్నదానికి విధేయుడ య్యాడు (అపొ. కార్య. 22:14-16).

"ఒక పురుషుడు లేదా ఒక స్త్రీ సరియైన విశ్వాసమును పొందగలిగి దానికి విధేయత చూపి తిరిగి జన్మించుటకు ముందు దేవునికి దూరస్థులైన వీరు సువార్త ప్రకటనను ఎంతవరకు వినవలసిన అవసరంవుంది?" అనే ఈ ప్రశ్న తరుచు వేయబడు తూనే వుంది. బహుశా, మారుమనస్సు మరియు పాపక్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మం అనువాటిని సంపూర్ణంగా చర్చిస్తూ ఈ ప్రశ్న విషయంలో మనం ఎక్కువ వివరణ పొందగలం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. "పదయుగళం" అనే మాట భావం ఏమిటి? ఉపోద్ఘాతం నుండి రెండు ఉదాహరణలు వరుసగా వ్రాయండి.
2. అంధకార సంబంధమైన అధికారాన్ని బట్టి ఏది అవసరమైంది?
3. యోహాను 3:3లో తిరిగి జన్మించుట అను మాట తర్జుమా చేయబడిన గ్రీకు పదముల యొక్క అక్షరానుసారమైన భావమేది?
4. పేతురు చెప్పిన ప్రకారం దేవుడు ఎట్టివారిని కంటాడు?
5. క్రొత్త జన్మ ప్రక్రియలు ఏవి?
6. క్రొత్తజన్మ సంభవించునట్లు ప్రకటించునప్పుడు మనం ఎన్ని లక్ష్యాలను ఆలోచించాలి?

7. దేవునికి దూరస్థుడైన పాపిని మారుమనస్సునకు నడిపించుటకు ఏమి బోధింప బడాలి?
8. పాపులు బాప్తిస్మము పొందునట్లు చేయాలంటే ఏమి బోధింపబడాలి?
9. క్రొత్త జన్మలో మానవుని పాత్ర ఏమిటి?
10. అపొస్తలుల కార్యముల గ్రంథంలో దాఖలా చేయబడిన విధంగా ఎట్టివారికి సువార్త ప్రకటింపబడింది?
11. ప్రజలు మొట్టమొదటిగా తిరిగి జన్మించిందెప్పుడు?
12. ఏది విశ్వాసాన్ని పుట్టిస్తుంది?
13. మారుమనస్సు అంటే ఏమిటి?
14. సువార్తికుని బాధ్యత ఏమిటి?
15. అపొస్తలుల కార్యములలోని సువార్తికులు పాత నిబంధన వ్యక్తుల్ని తమ సందేశానికి ఎందుకు సంబంధింపచేసారు?
16. పరలోకానికి యేసు తిరిగివెళ్ళటానికి పూర్వం తన శిష్యులకు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటి?
17. పరిశుద్ధాత్మని సహాయాన్ని పొందకుండా ఎఫెసు వారిని ఏది ఆటంకపరచింది?
18. ఒక సువార్తికుడు ఎప్పుడు సాతాను కోసం పనిచేసేవాడు అవుతాడు?

# మారుమనస్సు

## (Repentance)

## పాఠము

*ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందు కనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు.* *అపొ. కార్య. 17:30,31.*

పై లేఖనంలోను మరియు అపొ. కార్య. 2:38,3:20,8:22,26:20లలో కూడ మారుమనస్సు అనే పదం **మెటానోయా** అనే గ్రీకు పదం నుండి అనువదింపబడింది. **మెటా** అనే పదం మార్పును సూచిస్తుంది మరియు **నోయా** అనే మాట ఈ మార్పును మనస్సుకు సంబంధింప చేస్తుంది. కాబట్టి, ఈ రెండు పదాల్ని ఒకటిగా కూర్చితే వేరొక మనస్సును కలిగియుండుట అనే భావం వస్తుంది. ప్రకటింప బడిన సువార్త సందేశమే వినువారి యొక్క మనస్సును మార్చేది వారు వినినప్పుడు ఎఫెసీ. 4:17-19లో పౌలు చెప్పినట్లుగా వారి పరిస్థితి ఉన్నది. సామాన్యంగా మనస్సు యొక్కమార్పు, ప్రవర్తన యొక్క మార్పు ద్వారా ప్రత్యక్ష పరచబడుతుంది. కావున, అపొస్తలుల కార్యములలో మారుమనస్సు పొందినవారి ప్రవర్తన యొక్క మార్పులను గూర్చి చదువుకొందాం. వారియొక్క **నూతన ప్రవర్తన** వారికి బోధింపబడిన సందేశాన్ని గూర్చి మనకు కొంత సమాచారాన్ని అందిస్తుంది. “వారు మారుమనస్సు పొంది దేవునితట్టు తిరిగి మారుమనస్సుకు తగిన క్రియలు చేయవలెనని” పరలోకమునుండి తనకు కలిగిన దర్శనము అతని ఆజ్ఞాపించినట్లు పౌలు రాజైన అగ్రిప్పతో చెప్పాడు (అపొ. కార్య. 26:20).

అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలోని సువార్త ప్రకటన తర్వాత మారుమనస్సు పొందినవారు సందేశాన్ని వినక పూర్వం వారు చేయనిష్టపడని **కార్యములను చేసారు.** వారు చంపిన వ్యక్తి దేవుని కుమారుడనీ, ఆయనే ఆరోహణుడై దేవుని సింహాసనముపై రాజుగా కూర్చున్నాడనీ వారు వినిన తరువాత వారు తమ కుండిన ఆస్తులను మరియు తాము కలిగియున్నవాటిని అమ్మివేసి, తక్కిన విశ్వాసులతో పంచుకోవాలని ఇష్టపడ్డారు (అపొ. కార్య. 2:45). వారు తమకు కలిగిన వాటిని అమ్మివేయాలి అనే ఆజ్ఞ సువార్తలో లేదు కాబట్టి, ఈ విధంగా ప్రత్యక్ష పరచబడిన వారి ప్రవర్తన మారిన మనస్సుల ఫలితమే (అపొ. కార్య. 5:1-4). యేసును గూర్చి వారు తమ మనస్సులను మార్చుకొని ఉండనియెడల ఈ కార్యాలను చేయ టానికి వారు ఇష్టపడి ఉండెడివారు కారు. మెస్సీయా కోసం వారు చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. ఈ యేసే మెస్సీయా అని

ప్రకటించే సందేశాన్ని వారు విన్నారు. యేసే మెస్సీయా అయిన యెడల దేవునిరాజ్యం దైవిక రాజును కలిగివుంది (అపొ. కార్య. 5:31). యేసును రాజుగా అంగీకరించటానికీ, ఆయన చెప్పింది చేయటానికి వారు ఇష్టపడ్డారు. తమ ఆస్తిపాస్తుల మీదకంటే ప్రభువు నందే అధికంగా వారు నమ్మకం పెట్టుకున్నారు. తమ ఆస్తులు అమ్మాలని వారు ఆజ్ఞాపింపబడలేదు. కానీ జీవం మరియు విలువైన సంగతులు అనువాటిని గూర్చి మార్పు చెందినవారి మనస్సు లేక మారుమనస్సు ఈ క్రియలు చేయటానికి కారణ మైంది. వారి నూతన జీవితానికి యేసు మూలరాయి అయ్యాడు (అపొ. కార్య. 4:11). అపొస్తలుల బోధయందు, సహవాసమందు, రొట్టె విరుచుట యందు, ప్రార్థన చేయుటయందు వారు ఎడతెగక ఉండిరి (అపొ. కార్య. 2:42).

యేసును గూర్చియు మరియు దేవునిరాజ్యాన్ని గూర్చియు పేతురు, యోహాను అను ఇరువురు తాము పొందిన క్రొత్త అవగాహన ఫలితంగా తమ నమ్మకాన్ని అత్య ధికంగా వృద్ధి చేసుకోగలిగారు (అపొ. కార్య. 4:19). దేవునిరాజ్యం ఆత్మ సంబంధ మైందని వారికిక అర్థమైంది. భౌతికమైన ఇశ్రాయేలీయులకు అది తిరిగి అనుగ్రహింప బడదు అని వారికర్థమయింది (అపొ. 1:6-8). యేసు పునరుత్థానానికి తాను సాక్షి కావటానికి ముందు వెనుకలలో **పేతురు ప్రవర్తన**లోని మార్పును చూస్తే అద్భుతంగా ఉంటుంది. దయచేసి అతనియొక్క ప్రవర్తనలోని వ్యత్యాసాన్ని చూడటానికి లూకా 22:54-61 మరియు అపొ.కార్య. 4:13-21 చదవండి. పేతురు మృతుల పునరుత్థాన మునందు విశ్వాసముంచినందున మరణమన్నా, యూదా నాయకులన్నా అతనికిక భయం లేదు. యెరూషలేములోని సంఘం కూడా ఇదే ధైర్యాన్ని ప్రత్యక్ష పరచింది (అపొ. కార్య. 4:32-35).

తనను చంపిన వారిపట్ల తన వైఖరిలో స్తెఫను యేసుతో సమఉజ్జీ కాగలిగాడు. యూదుల రాళ్లదెబ్బల మూలంగా అతనికి మరణం ఆసన్నమై ఉండగా "ప్రభువా! ఈ పాపము వారిమీద మోపకుమని" అతడు ప్రార్థించాడు (అపొ. కార్య. 7:60). సంఘాన్ని నాశనం చేయు చుండిన పౌలు అనే పేరుగల యౌవ్వనుడు ఒకడు ప్రేమించే పౌలుగా మారాడు (అపొ. కార్య. 8:3; 14:19). క్రీస్తు కోసం మార్పు చెందిన తరువాత నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళి పోయాడు (అపొ. కార్య. 8:39). ప్రేమలోను, దయగల కార్యములు చేయటంలోను దొర్కా ఎంతగానో అభివృద్ధి చెందింది (అపొ. కార్య. 9:36). దేవుని వాక్యోపదేశకులకు లూదియ తన ఇంటి ద్వారాలు తెరిచింది (అపొ. కార్య. 16:15). హింసింపబడినప్పటికినీ సంఘం సువార్త ప్రకటిస్తూ వెళ్ళారు (అపొ. కార్య. 8:4). అవి "విశ్రాంతి కాలములు." ఈ క్రింది లేఖ నాన్ని ఆలోచించుము.

*ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీ కొరకు నియ మించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సునొంది తిరుగుడి.* *అపొ. కార్య. 3:19, 20.*

వారి మారుమనస్సు యొక్క ఫలితమే వారి ప్రవర్తన. మారుమనస్సు లేకుండా వారు దేవుని వైపుకు తిరుగలేరు. కాని, మారుమనస్సు పొందిన యెడల, అనగా నిజమైన జీవమును గూర్చి వారు తమ మనస్సును మార్చుకొని ఉండినయెడల వారు దేవుని వైపుకు తిరుగగలరు. **మారిన వారి మనస్సు యొక్క ప్రత్యక్షత వారి క్రియలు.** మనము జీవించే జీవితం క్రీస్తులోని జీవితం లాంటి మంచిదే అనిగాని లేదా అంతకంటే మంచిదనిగాని మనం నమ్మిన యెడల మనం మారుమనస్సు పొందలేము. గవర్నరు అయిన ఫేలిక్సు సమస్య అదే (అపొ. కార్య. 24:25,26).

మారుమనస్సు కలిగించటం కోసం దేవాలయములో ఉన్నవారికి ఈ జీవమును గూర్చిన మొత్తం సందేశం ప్రకటింపబడింది (అపొ. కార్య. 5:20). యేసును స్వీకరించక ఆయనను చంపిన యూదులకు యేసు జీవాధిపతిగా కనుపరచబడ్డాడు (అపొ. కార్య. 3:14,15). రాజు అను మాట గ్రీకు మాట అయిన "ఆర్కెగోస్" నుండి తర్జుమా చేయ బడినది. దాని అర్థం గ్రంథకర్త, నిర్మాణ కుడు, నాయకుడు మరియు రాజు. దేవుని రాజ్యం ప్రకటింపబడినపుడు దేవుని రాజ్యంలో పౌరులు జీవించవలసిన జీవితంకూడా ప్రకటింపబడింది. ఈ జీవం ZOE - జోయే అను పదం నుండి తర్జుమా చేయ బడింది. ఈ మాట అర్థాన్ని మనం నిజంగా అర్థంచేసుకొంటే, అపొస్తలుల కార్యాల్లో ప్రజలను ప్రభువుతట్టు త్రిప్పటానికి ఏం ప్రకటింపబడిందో చాల స్పష్టంగా చూడగలం. దయచేసి, ఒకటవ భాగం. మూడవ పాఠాన్ని చూడండి. పాపక్షమాపణ నిమిత్తంబాప్తిస్మం పొందటానికి ముందుగా పాపులు తీసుకొనవలసిన నిర్ణయం ఒకటుంది. దేవుని రాజ్యాన్ని అందలి జీవమును అంగీకరించటం అనేది ఆ నిర్ణయం (అపొ. కార్య. 2:38).

దేవుని రాజ్యంలో ఉండే మనోహరమైన జీవపునాణ్యత మరణంలో జీవించే వారి హృదయాల్లో దుఃఖం పుట్టించాలి. దేవుని కుమారులుగ ఉండటానికి దేవుడు వారిని సృష్టించాడనే వాస్తవాన్ని సాతాను కుమారులు విన్నప్పుడు, వారి జీవితంలో ఆ క్షణం వరకు సంభవించిన ఆ గొప్ప నష్టాన్ని బట్టి వారు దుఃఖించవలసివుంది. ఆలాగే ప్రేమాస్వరూపియైన తమ పరలోకపు తండ్రికి అమర్యాదకరంగా జీవించిన విధానాన్ని గూర్చి కూడ వారు దుఃఖించవలసివుంది. ఈ క్రింది లేఖనం ప్రకారం -వారు దేవుని చిత్తాను సారంగా దుఃఖిస్తే, ఆ దుఃఖమే ఎల్లవేళలా ఉండే మారుమనస్సును పుట్టిస్తుంది.

*మీరు దుఃఖపడితిరని సంతోషించుట లేదుగాని మీరు దుఃఖపడి మారుమనస్సు పొందితిరని యిప్పుడు సంతోషించుచున్నాను. ఏలయనగా ఏ విషయములో నైనను మావలన మీరు నష్టము పొందకుండుటకై, దైవచిత్తాను సారముగా దుఃఖపడితిరి. దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సు కలుగజేయును; ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోకసంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును.* *2 కొరింథీ. 7:9,10*

జీవం కాని దాని విషయంలో కొరింథీయులు తమ యొక్క మనస్సులను మార్చు కొన్నారని పౌలు నిరీక్షించటం జరిగింది. కానీ, కొందరు తమ మనస్సులను మార్చుకొని ఉండరని భయపడ్డారు.

> *ఎందుకనగా ఒకవేళ నేను వచ్చినప్పుడు మీరు నాకిష్టులుగా ఉండరేమో అనియు,నేను మీకిష్టుడనుగా ఉండనేమో అనియు, ఒకవేళ కలహమును అసూయయు క్రోధము లును కక్షలును కొండెములును గుసగుసలాడుటయును, ఉప్పొంగుటయును అల్లరులును ఉండునేమో అనియు, నేను మరల వచ్చినప్పుడు నా దేవుడు మీ మధ్య నన్ను చిన్నబుచ్చునేమో అనియు, మునుపు పాపముచేసి తాము జరిగించిన అపవిత్రత జారత్వము పోకిరి చేష్టల నిమిత్తము మారుమనస్సు పొందని అనేకులను గూర్చి దుఃఖపడవలసి వచ్చునేమో అనియు భయపడుచున్నాను. 2 కొరింథీ. 12:20,21*

దేవుని మూలంగా పుట్టియున్న వారిని వారి ప్రవర్తన ద్వారా ఎట్లు గుర్తించగలమో చెప్పటానికి యోహాను తన మొదటి పత్రికలో ఈ క్రింది వివరణలు చెప్పాడు. "నీతినిజరిగించు ప్రతివాడు" (2:29). "దేవుని ప్రేమించు వారు" (4:7), "యేసే క్రీస్తు అని నమ్ము ప్రతివాడు" (5:1), మరియు "లోకమును జయించిన వారందరు" (5:4) దేవుని మూలంగా పుట్టిన వారని అతడు చెప్పాడు. క్రైస్తవులుగా వారు జీవించినజీవితం ఇదే. ఏలయనగా, వారు **మారిన వైఖరినే** జీవితాంతం కొనసాగించారు.

సంక్షిప్తంగా చెప్పాలంటే, చీకటిలోనుండి తనకోసం మనల్ని దేవుడు కనే ప్రక్రియకు సంబంధించినంత వరకు మారుమనస్సు అంటే ఒక క్రొత్త మనస్సు లేదా జీవం విషయంలో మార్పు చెందిన మనస్సు. మన యొక్క క్రొత్త మనస్సు భవిష్యత్తులో ఓ విభిన్న జీవన విధానం అంటే దేవుని మన తండ్రిగా కలిగి జీవించే జీవితాన్ని దాని ప్రధానాంశంగా కలిగి ఉంటుంది మన "అవయవములను నీతి సాధనములుగా దేవునికి" అప్పగించు కోవడానికి ఇష్టపడుతున్నాము (రోమా 6:13). జీవిత ఫలితాన్ని అర్థంచేసుకొన్నప్పుడు దాని విషయంలో దుఃఖిస్తాము. స్థిరంగా ఉండే మారుమనస్సు కోసం ఈ దుఃఖం శక్తివంతమైన ప్రభావం అవుతుంది (2 కొరింథీ. 7:9-11).

**మారుమనస్సు దేవునితో మనకున్న సంబంధాన్ని మార్చజాలదు** లేదా మనము చేసిన తప్పిదాల్ని వేటినీ సరిచేయదని మనమెరుగుదుము (అపొ. కార్య. 3:19). మారు మనస్సు విశ్వాసులకు మాత్రమే సాధ్యమవుతుంది అప్పుడది వారిని జీవంలోకి నడిపిస్తుంది (అపొ. కార్య. 11:18). శ్రేష్టమైన జీవితం మరియు దేవుని చిత్తము అనువాటి విషయంలో మనం కనబరిచే మన వైఖరితో మారుమనస్సు సంబంధం కలిగి వుంటుంది (2 కొరింథీ. 7:1; హెబ్రీ. 6:1). క్రీస్తు శిష్యుడు అవ్వడానికీ, దేవుని నిబంధన అంగీకరించటానికీ, క్రీస్తునందు పరిశుద్ధపరచటానికీ, దేవునిరాజ్యంలో కుమారుడుగా ఉండటానికీ మనం తీసుకొనే ఆరంభ నిర్ణయ మిదే. పరిశు ద్ధపరచ బడిన వారితో దేవుడు మనలను చేర్చటానికి తీసుకొనే నిర్ణయమిదే (అపొ. కార్య. 2:47; యోహాను 17:19). మన ఉన్నత జీవితం కొరకైన మన విశ్వాసానికి మన ప్రత్యు త్తరం మారుమనస్సే (1 కొరింథీ. 3:1-3).

విశ్వాసము సాధ్యమయ్యేలాగున సువార్తికుడు దేవుని రాజ్యములోని జీవమును గూర్చిన సువార్తను స్పష్టంగా బోధించాలి. పాపులు విశ్వాసానికి విధేయులు కావాలి. విధేయత చూపితే ఇప్పుడు విశ్వాసం వారి విశ్వాసమౌతుంది. "ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మ మొక్కటే, ..." (ఎఫెసీ. 4:5). యూదులకు మాత్రమే కాక అన్యజనులకు కూడ దేవుని రాజ్యం ప్రకటింపబడ్డ రోజు నిజంగా మహిమాన్వితమైన రోజే. ఎందుకంటే మిగిలిన మనమందరం అన్యజనులమే గదా! పేతురు ఇలా ప్రారంభించాడు:

> *కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచిన మనకు అనుగ్రహించినట్టు దేవుడు వారికి కూడ సమాన వరము అనుగ్రహించి యుండగా, దేవుని అడ్డగించుటకు నేను ఏ పాటివాడనని చెప్పెను. వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయ చేసి యున్నాడని చెప్పు కొనుచు దేవుని మహిమపరచిరి. అపొ. కార్య. 11:17,18.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. ప్రజలందరూ ఏమి చేయాలని దేవుడు ఆజ్ఞాపించుచున్నాడు? అది ఎందువలన?
2. మారుమనస్సు అని తర్జుమా చేయబడిన గ్రీకు మాట యొక్క అసలు అర్థమేమి?
3. మారుమనస్సును పుట్టించే సందేశాన్ని గూర్చి మారుమనస్సు అనే మాట భావం దేన్ని సూచిస్తుంది?
4. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలో బాప్తిస్మం పొందిన మూడువేల మందిలో చాలా మంది లేదా అందరూ నిజంగా మారుమనస్సు పొందారని మనకెలా తెలుసు?
5. మారుమనస్సు యేసుక్రీస్తును మనకు రాజుగా ఎట్లు చేస్తుంది?
6. పాపులు మారుమనస్సు పొందకుండా చేసేది ఏమిటి?
7. దుఃఖమును పుట్టించని మారుమనస్సు ఏది?
8. మారుమనస్సు పొందిన పాపులు వారి మారుమనస్సులో దేనికి విధేయులు కావాలి? దయచేసి, నీ సమాధానమును వివరించుము.
9. యేసు పునరుత్థానానికి సాక్షి అయిన పిమ్మట పేతురులో ఎలాంటి మార్పులు చూపబడ్డాయి?
10. మారుమనస్సు పొందిన పిదప ఈ పాఠంలో ప్రస్తావించబడిన ఆ ఇద్దరు క్రైస్తవ స్త్రీలు ఎలాంటి మంచి క్రియలను జరిగించారు?

# పాపక్షమాపణ

## (Forgiveness of Sins)

"పరలోకములో ఉన్నవేగాని, భూమి మీద ఉన్నవేగాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చుటకు" సమస్తాన్ని చక్కపరచి, క్రమబద్ధం చేయటానికి యేసు లోకంలోకి వచ్చాడు (ఎఫెసీ. 1:10). దేవుని రాజ్యాన్ని ప్రకటించాడు మరియు తానే అంతిమ పాపపరిహారార్థ బలియని ప్రచురించాడు మరియు ఆయన అదే వర్తమాన మును ప్రకటించుటకు అపొస్తలులకు తర్ఫీదు నిచ్చెను. ఆయన మరణమునకు ముందు, ఆయన వారితో ఇలా అనెను:

*నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియ జేయును. యోహాను 16:12,13.*

మోషే ధర్మశాస్త్ర ప్రకారం దేవుని ఆరాధించటానికి యెరూషలేము వచ్చియుండిన యూదులతో పేతురు ఈ సంగతులు మాట్లాడుచున్నాడు. అయినను, ధర్మశాస్త్ర విధానం ఆ సమయానికి దాని ప్రయోజనాన్ని నెరవేర్చింది. "కాబట్టి మనము విశ్వాస మూలమున నీతిమంతుల మని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకు డాయెను" అని పౌలు చెప్పాడు (గలతీ. 3:24).

దేవుడు మానవ విశేషకమైన తన రాజ్యాన్ని ఆయన సీనాయి వద్ద మోషేకిచ్చిన ధర్మశాస్త్రము క్రిందికి తెచ్చాడు. ఏలయనగా, ఆయన తన ప్రజలైన ఇశ్రాయేలీయులలో **విశ్వాసాన్ని కనుగొని ఉండలేదు**. కానీ, ఇపుడాయన తన సంఘాన్ని లేదా మానవ విశేషకమైన తన పరలోక రాజ్యాన్ని వారి విశ్వాసాన్ని బట్టి ఆయన పాలించుచున్నాడు (హెబ్రీ. 3:6; 4:2). క్రైస్తవులంతా ఇంకా "ఆదామునందు" ఉండగా, అది ఆయన పరలోక రాజ్యము యొక్క "మానవ ప్రమేయ"మును సూచిస్తుంది. అయినప్పటికినీ రాజ్యము ఒక్కటే మరియు క్రైస్తవులు తమకు తాము దేవుని రాజ్యములోని "పరలోక సంబంధులు (ఫిలిప్పీ. 3:20; హెబ్రీ. 9:23). విశ్వాసము లేని పాపికి దేవుని కార్య క్రమంలో పాలు పంపులు లేవు. తనకు ప్రకటింపబడిన **సువార్త పిలుపు ఒక్కటే** అతని కొరకు దేవుడు కలిగివున్న కార్యక్రమం. దయచేసి, ఈ క్రింది లేఖనాలను ఆలోచింపుము.

*కాబట్టి సహోదరులారా, మీకు ఈయన ద్వారానే పాపక్షమాపణ ప్రచురమగుచున్న దనియు, మీరు మోషే ధర్మశాస్త్రము వలన ఏ విషయములలో నీతిమంతులుగా తీర్చబడలేకపోతిరో ఆ విషయములన్నిటిలో, విశ్వసించు ప్రతివాడును ఈయనవలననే నీతిమంతుడుగా తీర్చబడుననియు మీకు తెలియునుగాక. అపొ. కార్య. 13:38,39.*

*...క్రీస్తు శ్రమపడి మృతుల పునరుత్థానము పొందువారిలో మొదటివాడగుటచేత, ఈ ప్రజలకును అన్యజనులకును వెలుగు ప్రచురింపబోవునని... సాక్ష్యమిచ్చుచుంటిని. అపొ. కార్య. 26:22.*

దేవుని రాజ్యానికి యేసు రాజయినప్పటినుండి విశ్వాస ద్వారం విశాలంగా తెరువ బడింది. అబ్రాహామును దేవుడు పిలువవలసిన అవసరాన్ని కనుగొనక పూర్వం ఎంత విశాలంగా తెరువబడి ఉండేదో అంత విశాలంగా నేడు కూడ తెరువబడింది. అందు చేత, **జనాంగములన్నింటినీ** దేవుడు సువార్త ద్వారా పిలుచుచున్నాడు. (అపొ. కార్య. 14:27). విశ్వాసము లేని పాపులు సువార్త యొక్క పిలుపు మినహాయించి దేవుని యొద్ద నుండి ఏ కార్యక్రమమును కలిగియుండలేరు. (2 థెస్స. 2:14). క్రొత్తజన్మను గూర్చి "క్రైస్తవ మతాల"లోని సువార్తికుల చేత **రకరకాల సందేశాలు** అందించబడ్డాయి. అయితే, దేవుని వాక్యంలో ఒకే ఒక సందేశం బయలుపరచబడింది. అపొస్తలుడైన పేతురు మొదటిగా బోధించిన ప్రసంగంలో తప్పిదాలకు తావులేదు. ఎందుకంటే, ఆయన పరిశుద్ధాత్మ వల్ల నడిపింపబడి ఆ మొదటి ప్రసంగాన్ని చేసాడు. బైబిలు గ్రంథంలో ఈ సందేశం ఎన్నడూ మార్పు చేయబడలేదు.

*పేతురు -మీరు మారుమనస్సు పొంది. పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. అపొ. కార్య. 2:38.*

### పాఠము

*పరలోకరాజ్యము, పొలములో దాచబడిన ధనమును పోలియున్నది. ఒక మనుష్యుడు దాని కనుగొని దాచిపెట్టి, అది దొరికిన సంతోషముతో వెళ్ళి, తనకు కలిగినదంతయు అమ్మి ఆ పొలమును కొనును. మత్తయి 13:44.*

పరలోకరాజ్యం కలిగిఉన్న మహిమనంతటితో సువార్తికులు దాన్ని ప్రకటించాలి. అప్పుడే రాజ్యాన్ని గూర్చి వినిన వారు విశ్వాసం ద్వారా దానిని గూర్చిన దృక్పథాన్నిచూడ గలరు. **రాజ్యంలోని జీవాన్ని** పాపులు చూచినప్పుడు పాపంతో వారు తీవ్రమైన సమస్య కలిగి వుండినట్లు గ్రహిస్తారు. పాపంతో వారు సమస్య కలిగివున్నారని నమ్మక పోతే, రాజ్యాన్ని గూర్చిన సరియైన సందేశాన్ని వారు అర్థం చేసుకొనలేదు లేదా వారు ఆ సందేశాన్ని నమ్మలేదన్న మాట "దుష్టుడు" దానిని దొంగిలించవచ్చు, అంటే వారు యేసు ఉపమానములో మొదటి రకపు నేలగా మారతారు (మత్తయి 13:18,19). పాపం విషయంలో వారు తమ మనస్సుల్ని మార్చు కొని, వారి మనస్సుల్లోను, హృదయా ల్లోను దేవుని జీవపు నియమాలు ముద్రింపబడాలని కోరుకుంటే **వారి పాపములను తీసివేయటానికి** దేవుడు సిద్ధమౌతాడు (హెబ్రీ. 8:10-12). బాప్తిస్మ మిచ్చు యోహాను చెప్పెను, "ఇదిగో లోక పాపములను మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల." (యోహాను 1:29). ఒకవేళ దూరస్థులైన పాపులందరూ ఆయనను స్వీకరిస్తే, యేసు వారి పట్ల సంరక్షణ వహించుటకు ఇష్టపడుతున్నారు.

*ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింప లేదు. తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాస ముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవునివలన పుట్టినవారే గాని, రక్తమువలననైనను శరీరేచ్ఛవలననైనను మానుషేచ్ఛ వలననైనను పుట్టినవారు కారు.*

*యోహాను 1:11-13*

దేవుని నిత్య రాజ్యములో మానవాళికంతటికి ఒకే ఒక స్థానం తెరవబడియున్నది. అది దేవుని కుమారుడు అనబడే మహోన్నత, మహిమాన్విత హోదా, కాని లోకములో ఉన్న పాపులు వారి పాపములు తొలగించుకొని తప్పక మరణములో నుండి జీవము లోనికి దాటవలెను (యోహాను 5:24). క్రొత్త జన్మను పూర్తి చేయుటకు వరుసగా జరుగవలసిన ప్రక్రియలలో ఇది ఒక ప్రక్రియ. ఈ క్రింది లేఖనంలో పాపం ఎందుకు తీసివేయబడాలో ఒక కారణాన్ని యేసు వివరిస్తున్నాడు:

*అందుకు యేసు పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయ ముగా చెప్పుచున్నాను. దాసుడెల్లప్పుడును ఇంటిలో నివాసముచేయడు కుమారు డెల్లప్పుడును నివాసము చేయును. కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు.* *యోహాను 8:34-36*

పాపమునకు దాసులుగా ఉన్నవారు ఆయన కుమారులుగా ఉందుమని ఎన్నడూ నిరీక్షింపజాలరు, ఎందుకంటే "నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులైయుండుడి" (1 పేతురు 1:16) అనునది ప్రతిపాదనయైయున్నది. సువార్త పిలుపు స్పష్టంగానే వుంది. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:16). "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" నని పేతురు కూడా చెప్పాడు (1 పేతురు 3:21).

దూరస్థుడైన పాపి యొక్క పాపములను దేవుడు క్షమించేటటువంటి క్రొత్తజన్మ ప్రక్రియగా ఉన్న బాప్తిస్మమునందు ఖచ్చితంగా ఏమి సంభవిస్తుందో దాన్ని మనం ఈ పాఠములో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. ఇది క్రీస్తుకు వెలుపల ఉన్నఒక పాపి యొక్క పాపములను దేవుడు క్షమించే ప్రక్రియయైయున్నది గనుక ఇది క్రొత్త జన్మలో చివరి ప్రక్రియ. తిరిగి జన్మించుట అంటే దేవుడు ఒకనిని పైనుండి కనుట అని జ్ఞాపకం చేసుకొందాం. మనం అర్థం చేసుకోవలసిన విషయమేమంటే ఒక పాపినిదేవుడు కనుటకు ముందు ఏమి సంభవింపవలసి ఉంది?

బాప్తిస్మంలో తీసి వేయబడిన దానిని సరిగా అర్థం చేసుకోటానికి ప్రజలందరి జీవితాన్ని, తుదకు వారు రహస్యంగా జరిగించిన వాటిని కూడ దేవుడు ఎరుగునని మనం జ్ఞాపకం చేసుకోవాలి (రోమా. 2:16; 1 కొరింథీ. 4:5). మనలో ఎవనికీ ఆయన దూరంగా ఉండువాడు కాడు (అపొ. కార్య. 17:27). మన తల వెంట్రుకలన్నీ ఆయనచే లెక్కింప బడ్డాయి (మత్తయి 10:30). మానవుని పాప స్థితిని దేవుడు పూర్తిగా ఎరుగును (రోమా. 3:10ff). పైన ఉదాహరించిన లేఖనాల ప్రకారం దేవుడు ఒకని పాపములను క్షమించినప్పుడు ఆయన అతని పాత జీవితాన్ని ఆయన మనస్సులో నుండి తీసివేస్తాడు. యేసు బలియాగము కాక ముందున్న పరిస్థితి ఇది కాదు (రోమా 3:25,26; హెబ్రీ. 9:15; 11:39,40).

నేడు దేవుడు అనుగ్రహించు పాపక్షమాపణ ఈ విధమైన దొక్కటే. అది ఎప్పుడును **క్షమించుట మరియు మరచిపోవుట** అయివుంది. అఫెసిస్ అనే గ్రీకు మాటకు పంపి వేయుట అని భావం. ఈ మాటనే క్షమాపణ అని, తీసివేయబడుట అని క్రొత్తనిబంధనలో అనువదించారు. దేవుని దృక్పథంలో ఆయన వాని పాపములను ఇక ఎన్నడునుజ్ఞాపకం చేసుకొనడు (హెబ్రీ. 10:17). అతని అపరాధములను అతని మీద మోపడు (2కొరింథీ. 5:19; ఫిలిప్పీ1:7). అతని పాపములను దేవుడు తుడిచివేస్తాడు (అపొ. కార్య. 3:19). అతని పాపశరీరము నిరర్థకమైంది (రోమా. 6:6). శరీరేచ్ఛలతో కూడిన స్వభావం విసర్జింపబడినది (కొలొస్స. 2:11). కాబట్టి మనము అప రాధములేని మనస్సాక్షిని ఆనందించగలము (హెబ్రీ. 10:1-4).

మారుమనస్సు పొందిన వాని పాత జీవితంలోని చెడు భావాన్ని దేవుడు తన మనస్సులో నుండి తుడిచి వేసినప్పుడు మాత్రమే బాప్తిస్మం పొందినవాడు శుద్ధీకరింప బడిన మనస్సాక్షిని కలిగి ఉంటాడు. పరిశుద్ధాత్మ ఇప్పుడు క్రైస్తవులతో సహవాసము చేయడం కొనసాగించడానికి ఇదే కారణం (యోహాను 7:37-39; అపొ. కార్య. 2:38; 2 కొరింథీ. 13:14). దేవుడు వారిని ఎలా దృష్టిస్తాడో అతడు లేక ఆమె తనని తాను అలా దృష్టించుకుంటారు. ఏ పాపం లేనివానిగా దేవుడు వారిని ఇపుడు చూస్తున్నందున, వారి పాప శరీరం నిరర్థకమైందని లేఖనాల్లో చెప్పబడింది. "ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాప శరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడెనని యెరుగుదుము. చని పోయినవాడు పాప విముక్తుడని తీర్పు పొందియున్నాడు." రోమా. 6:6,7. బాప్తిస్మ ములో నీటి క్రింద జరుగు ఆత్మీయ సున్నతిని గూర్చిన స్పష్టమైన దృష్టి కొరకు దయ చేసి కొలొస్స. 2:9-15 చదవండి. శరీరేచ్ఛలతో కూడిన స్వభావం విసర్జింపబడింది (కొలొస్స. 2:11). పాపులకు స్వస్థత కలిగింది (1 పేతురు 2:24). మనము పాప మరణముల శక్తి నుండి విడుదల పొందితిమి (రోమా 5:21). వారు నూతన సృష్టి. ఎందుకంటే వారి పాపాన్ని దేవుడు తీసివేసాడు మరియు పాప శరీరం లేనివారిగా తమ్మును తాము ఇపుడు చూసుకొనగలరు (2 కొరింథీ. 5:17). వారికి సంబంధించిన దంతా క్రొత్తదే. ఎందుకంటే, వారు దేవునికిగాని, వారికిగాని ఇకమీదట గతంలో అగుపించిన రీతిగా అగుపించరు. జ్ఞాపకం చేసుకోండి. బాప్తీస్మములోనికి వారు ప్రవే శించేముందు వారు మారుమనస్సు పొందారు. తాము ఎలాంటి జీవితాన్ని జీవించ గోరారో, తాము ఎలాంటి

వ్యక్తులు కావాలని కోరుకున్నారో ఆ విషయాలను గూర్చి వారు మారుమనస్సు పొందారు మరియు వారు పాపక్షమాపణ నిమిత్తం లేక పాపములు తీసివేయబడు నిమిత్తం బాప్తిస్మం పొందారు. అందువల్ల వారు దేవుని దృష్టిలోను, తమ స్వకీయ దృక్పథంలోను కూడ క్రొత్త సృష్టి. వారు మరణంలో నుండి జీవంలోకి దాటారు!

*కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను.*
*2 కొరింథీ. 5:17*

ఈ పైస్థితి, యేసుక్రీస్తు నామమున బాప్తిస్మం పొందినపుడు కలిగే ఫలితం (అపొ. కార్య. 19:5). "గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని" అననీయ తార్సువాడైన సౌలుతో చెప్పాడు (అపొ. కార్య. 22:16).

పాపక్షమాపణ కొరకైన బాప్తిస్మంలోని ఆత్మీయ సంభవాల్ని మనమిప్పుడు పరిశోధింతుము. కేన్సరు పుండు నిమిత్తం జరిగించే ఆపరేషను కోసం హాస్పటల్లోని ఆపరేషను గదిలో కొందరు వ్యక్తులు మరియు పరికరాలు ఉండాలి. అలాగే పాప క్షమాపణ విషయంలోను ఉంటారు. శస్త్రచికిత్స జరిగే సమయంలో ఆపరేషను గదిని మనం సందర్శిస్తే ప్రతీ సమయంలో కొందరు వ్యక్తుల్ని చూడ నిరీక్షిస్తాము. అలాగే పాపక్షమాపణ విషయంలో కూడ కొందరు వ్యక్తులు అగుపిస్తారు. దేవుడెప్పుడూ ఆ సమయంలో ఉంటాడు. యేసు ఎప్పుడును ఉంటాడు మరియు పరిశుద్ధాత్మ కూడ ఉంటాడు. అయితే పాపాన్ని తీసివేయటానికి ఈ ఆపరేషన్‌లో వేరే యింకేమి కావాలి?

"సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా ఆత్మయు, నీళ్ళును, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించి యున్నార"ని యోహాను చెప్పాడు (1 యోహాను 5:7,8). ఎవరైనా క్రొత్తగా జన్మించియుండక పూర్వం "యేసు ఇట్లనెను -ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 3:5). తాను మరణించిన రోజుకు ముందు రాత్రి తన శిష్యులతో పస్కాను భుజిస్తూ, ఒక "గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి --దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాప క్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" అని యేసు చెప్పాడు (మత్తయి 26:27, 28). కావలసిన వస్తువుల జాబితాలో మనమిప్పుడు యేసు రక్తం **మరియు నీళ్ళు** అనేవాటిని కూడా చేర్చుకోగలం. ఇకమనకు కావలసినదల్లా మారుమనస్సు పొందిన ఒక పాపి. బహుశా అతనిని లేక ఆమెని నీళ్ళలో ముంచటానికి తోడ్పడే మరో వ్యక్తి.

నపుంసకుడు బాప్తిస్మం పొందిన ఆ సమయాన యోరూష లేము నుండి గాజాకు పోయే మార్గంలో మనం వుండివుంటే, ఇదంతా మన కన్నుల ముందే ప్రదర్శించబడటం చూచి ఉండేవారము. మన భౌతిక నేత్రాలతో మనం చూడగలిగేది ఈ క్రింది విధంగా వుంటుంది.

*వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు -ఇదిగో నీళ్లు నాకు బాప్తిస్మ మిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్లలోనుండి వెడలివచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను, నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్లెను అతడు ఫిలిప్పును మరి యెన్నడును చూడలేదు. అపొ. కార్య. 8:36-39.*

డబ్ల్యూ.ఇ. వైన్ వ్రాసిన "Expository Dictionary of New Testament Words" ప్రకారం ఈ లేఖనంలో "బాప్తిస్మ మిచ్చెను" అని తర్జుమా చేయబడ్డ గ్రీకుమాట **బాప్టిజో** (baptizo). "బాప్తిస్మమిచ్చుట అను ఈ మాట సాధారణంగా బాప్టో అనే మాటకు పర్యాయపదం. **బాప్టో** అనగా "ముంచుట" అని భావం. ఒక వస్త్రాన్ని రంగులో ముంచుట, నీళ్లు చేదటానికి ఒక పాత్రను మరో పాత్రలో ముంచటం మొదలగు వాటిని సూచించటానికి ఈ మాట గ్రీకు వారిమధ్య వాడబడింది. బైబిలులో వ్రాయబడి అనుసరింపబడిన **బాప్తిస్మపు విధానం** ఏదంటే, పూర్తిగా మునిగేంత వరకు బాప్తిస్మం పొందే వారిని నీళ్లలో ముంచాలి. బైబిలు ప్రకారమైన బాప్తిస్మపు విధానాన్ని మనం అనుసరింపగోరితే, ముంచుటనే మనము ఆచరిస్తాము.

"క్రైస్తవ సంఘాలు" కొన్ని ముంచటం అనే ఈ విధానం యొక్క అవసరాన్ని తృణీకరిస్తున్నాయి. ముంచటం అనే దానికి ప్రాధాన్యతనిస్తే అది "క్రియల ద్వారా పొందే రక్షణ" అవుతుందని వారు చెబుతున్నారు. అయినప్పటికీ ఇలా చెప్పే అవే సంఘాలు ప్రభురాత్రి భోజనం విషయంలో బైబిలు విధానం అనుసరించటంలో జాగ్రత్తగా వుంటూ అది విశ్వాసపు క్రియగా పిలుస్తున్నారు. బాప్తిస్మం అనే అంశముపై క్రైస్తవ మతప్రపంచం "మనుష్యులు కల్పించిన బోధలచేత" కలవరం చెందింది. ఒక వేళ మనం బాప్తిస్మకార్యంలో మాత్రమే బైబిలు విధానమును అనుసరించుటకు ప్రయ త్నిస్తే, అప్పుడు "క్రియల నిందారోపణ" అనునది విలువ కలిగియుండవచ్చు, కాని నీటి క్రింద ఆత్మీయముగా ఏమి జరుగునో అర్థం చేసుకొని అభినందించవలెను.

అత్యంత ప్రాధాన్యత గల ప్రశ్న ఏదంటే, బాప్తిస్మం పొందునప్పుడు నీళ్ల లోపల ఏమి జరుగుతుంది? లేఖనాల్ని అధ్యయనం చేయటం ద్వారాను, మరియు మన యొక్క "విశ్వాస నేత్రం" తెరువబడుట ద్వారా మాత్రమే దానిని మనము చూడ గలము. ఇది యొక ఆత్మీయ కార్యమైనప్పటికీ సంగతులన్నీ వరుస క్రమంలో సంభ విస్తాయని మనం తప్పక గ్రహించాలి. "ఇదిగో నీవు ఇప్పుడు చూస్తున్నావ్...ఇదిగో నీ విప్పుడు చూడటం లేదు" అనే గారడీవాని మాట కాదది. శస్త్రచికిత్సలో డాక్టర్లు వారి వారి పనులు ఎలా నిర్వహిస్తారో అలానే **దేవత్వంలోని ప్రతి ఒక్కరూ వారివారి పాత్ర నిర్వహిస్తారు.**

పరిశుద్ధాత్మ సత్యం మరియు ఆయన సాక్ష్యమిస్తాడు (1 యోహాను 5:7). దేవుని వాక్యంలో ఈ సత్యం బయలుపరచబడింది మరియు అది విశ్వాసాన్ని పుట్టిస్తుంది. "నీళ్లలో ఏది

సంభవిస్తుందో" దానియందలి మన విశ్వాసం ఈ గొప్ప దైవకార్యం జరగటానికి కారణమవుతుంది (కొలొస్స. 2:12). బాప్తిస్మం ఒక క్రియ. అయితే, బైబిలు ప్రకారం ప్రతి సంగతి సంభవిస్తే అది దేవుని క్రియ అవుతుంది. రోమా. 6:3-11 మరియు కొలొస్స. 2:9-14లోను నీళ్లలో సంభవించు దానిని గూర్చిన సత్యం స్పష్టంగా బయలుపరచబడింది. దయ చేసి ఈ లేఖనాల్ని జాగ్రత్తగా చదవండి. యేసు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములలో యేసుకేమి సంభవిం చిందో అదే నీళ్లయందు పునరావృతమవుతుందని గమనించుడి. దూరస్థుడైన పాపికి ఇదే సువార్త (1 కొరింథీ. 15:1-5).

విశ్వాసముంచి, మారుమనస్సు పొందిన పాపికి పాపక్షమాపణ యిచ్చే ఏకైక సాధనం యేసురక్తం (హెబ్రీ. 9:22; 10:1-10). నీళ్లలోపల యేసు నిర్వహించు పాత్రయిదే. ఈ సత్యాన్ని పరిశుద్ధాత్మ మనకు బయలుపరిచాడు. దానికి మనం విధేయులంకావాలి. యేసు రక్తం నందలి విశ్వాసం పాపి యొక్క గత పాపాల్నిదేవుడు క్షమించటానికి అనగా ప్రాచీన స్వభావాన్ని తీసివేయటానికి దోహదమవుతుంది. దేవుని పాత్ర ఇదే మరియు ఇదంతయూ సంభవించునప్పుడు ప్రాచీన స్వభావం నిరర్థక మవుతుంది. క్రొత్త జన్మ యొక్క బాప్తిస్మపు ప్రక్రియయందు మారుమనస్సు పొందిన పాపి నీళ్లలో ముంచబడినపుడు సంభవించేది యిదే. ప్రక్రియ నుండి విధానాన్ని వేరుచేయ ప్రయత్నించుటెందుకు? దేవుని వాక్యమందున్న పరిశుద్ధాత్ముని హెచ్చరికలకు మనం కేవలం విధేయులమవుదాం.

పాపక్షమాపణ పొందుటకు కావలసినదల్లా యేసు రక్తమునందు విశ్వాసం ఉంచటమే అని కొందరు చెబుతారు. కానీ, "సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయును"ని యేసు చెప్పటాన్ని కూడ గమనింపవలసివుంది (యోహాను 8:32). ప్రతి సమయమందును సిలువ ప్రకటించబడిందనీ, నమ్మిన వారు నీళ్లలో బాప్తిస్మం పొంద గోరారనీ అపొస్తలుల కార్యములలోని పరిశుద్ధాత్ముని యొక్క రికార్డు బయలు పరుస్తుంది. "...ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షణ పొందుదురని" చెప్పబడిన జైలు అధికారికి కూడ పై విధానం వర్తిస్తుంది (అపొ. కార్య. 16:30-34). వారు నీళ్లలోనికి ఎందుకు వెళ్లగోరిరి? వారు నీళ్లలోనికి వెళ్లుటకు కారణమేమనగా, యేసుతో మరణించనంత వరకూ ఎవడును పాపముల నుండి విడుదల పొందలేడు. అలాగుననే పాపక్షమాపణ పొందనంత వరకూ ఎవడును దేవుని విషయంలో సజీవుడు కాలేడు (రోమా. 6:7). పౌలు చెప్పాడు, "అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి" (రోమా. 6:11).

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవుని నిత్యరాజ్యములో మానవాళికి అనుగ్రహింపబడే ఏకైక స్థితి ఏది?
2. అపొస్తలుడైన పేతురు తన మొదటి సందేశాన్ని సరిగా అందించాడని మనమెట్లు తెలుసుకొనగలం?
3. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలో వ్రాయబడిన పేతురు సందేశం దేనికి సంబంధించింది?
4. లోకంలోవున్న విశ్వాసహీనుడైన పాపి కోసం దేవుని ఏకైక కార్యక్రమాన్ని బాగుగా క్లుప్తీకరించే ఒక మాట ఏది?
5. విశ్వసించి, మారుమనస్సు పొందిన పాపి బాప్తిస్మం పొందినప్పుడు దేవుని మనస్సులో ఏం జరుగుతుంది?
6. ఐదవ ప్రశ్నకు ఇచ్చే సరియైన జవాబు యొక్క ఫలితమని మనలను మనము భావించు విధానంలో ఏమి సంభవింపవలసివుంది?
7. ప్రతి ఒక్కరిని గూర్చి దేవుడు ఏ మాత్రం ఎరుగును?
8. ఆపరేషన్ జరిగే ఆపరేషన్ గదిలోని చర్య బాప్తిస్మమునకు ఎట్లు సామ్యము కలిగివుంది?
9. బాప్తిస్మంలో ఎల్లప్పుడూ హాజరయ్యే వ్యక్తులెవరు? మరియు వారు ఏ మేమి చేస్తారు?
10. బాప్తిస్మము యొక్క క్రమము మరియు ప్రక్రియలను తెలపండి.

# సంక్షిప్త వివరణలో క్రొత్త జన్మ
## (The New Birth in Summary)
### పాఠము

లౌకికం, ఆత్మీయం అనే రెండు విషయాల్లోను నీకొదేము ప్రవీణుడే. అతడు యూదుల అధికారి. మోషే ధర్మశాస్త్రమందు విశ్వాసం గలవాడు మరియు యేసు క్రీస్తును విశ్వసించినవాడు (యోహాను 3:1; 7:50,51; 19:39). అయినప్పటికీ, "ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని అతడు దేవుని రాజ్యమును చూడలేడ"ని యేసు పలికిన మాటను అర్థం చేసికొనుటకు కావలసినంత సమాచారం అతనికి అందించబడలేదు (యోహాను 3:3).

నూతన జన్మను సాధించు ప్రక్రియలను అర్థం చేసుకొనాలంటే ముందుగా మానవాళికి సంబంధించిన రీతిలోనే దేవుని రాజ్యాన్ని మనం తప్పక అర్థం చేసుకొనాలి. తుదకు దేవుని కుమారులుగా ఈ రాజ్యాన్ని స్వతంత్రించుకొనటానికి మనం సృష్టింప బడితిమని తప్పక గ్రహించుకొనాలి (లూకా 12:32; గలతీ. 4:7). భూమి మీద మానవాళికి ఇపుడు అందుబాటులో ఉండిన **రెండు పరిధులు** అనే భావనను మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మనం ఒక్కమారే జన్మించిన వారమైతే, ఈ జన్మ మనల్ని లోకంలోనికి తీసుకొని వస్తుంది. అయితే క్రీస్తు రాజుగా ఉండిన దేవుని రాజ్యాన్ని లోకంలో మనము కనుగొనలేము (యోహాను 18:36). సాతాను లోకమును పాలిస్తాడు (మత్తయి 13:38,39; యోహాను 14:30).

అలాగే "మృతులలోనుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, .... ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల ఎట్లు జన్మింప జేసెనో" అర్థం చేసుకోటానికి "క్రీస్తునందు" అనే పరిధికి సంబం ధించిన రీతిలో యేసుయొక్క పునరుత్థాన ప్రభావాన్ని మనం తప్పక గ్రహించు కోవాలి (1 పేతురు 1:3,4). యేసు మన అపరాధములనిమిత్తం చనిపోయాడు. కాని మనం నీతిమంతులుగా తీర్చబడుటకై ఆయన లేపబడ్డాడు (రోమా 4:25). "క్రీస్తునందు" అని పిలువబడే "ఏ శిక్షావిధియులేని" శాంతియుతమైన పరిధిలో పునరుత్థానుడైనయేసు మనకు యాజకునిగా, రాజుగా పరిచర్య చేస్తున్నాడు (రోమా. 5:1,2; 8:2; 8:1,2; హెబ్రీ.8:1,2. చూడండి).

క్రైస్తవులు లోక పరిధిలో నుండి క్రీస్తులోనికి పిలువబడిన ప్రజలైయున్నారు. పిలువబడిన ప్రజలైయున్నారు. మనము క్రీస్తు సంఘము. సంఘము అనే మాట యొక్క మూల అర్థము "బయటకు పిలువబడుట." క్రైస్తవులు క్రీస్తు చేత బయటకు పిలువబడిన ప్రజలు. క్రీస్తు రాజ్యముతో సంఘమునకు ఉన్న దాని సంబంధమును గ్రహించు నిమిత్తము ఈ సందర్భములో మనము సంఘమనగా ఏమిటో తప్పక అర్థం చేసుకొనవలెను (ఎఫెసీ. 1:20-23). "క్రీస్తునందు" ఉండుట అంటే ఆయన శరీరములో ఒక అవయవముగా ఉండటమే.

*ఏలాగనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమై నను మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి. 1 కొరింథీ. 12:13.*

యేసుక్రీస్తు యొక్క మరణము, సమాధి మరియు పునరుత్థానమే క్రొత్త జన్మకు ఆధారము. దూరస్థుడైన పాపికి ఇదే సువార్త -మంచి వార్త (1 కొరింథీ. 15:1-5). ఈ మూడు సంఘటనలలో యేసుతో పాలుపొందినప్పుడు ఆత్మీయమరణంలో నుండి ఆత్మీయ జీవంలోనికి సాగిపోతాము (యోహాను 5:24). ఈ క్రింది లేఖనాల ప్రకారం క్రీస్తునందున్న దేవుని రాజ్యంలోనికి మనలను ఇది నడిపిస్తుంది.

*ఏలయనగా మనలను దేవునియొద్దకు తెచ్చుటకు, అనీతిమంతుల కొరకు నీతిమంతు డైన క్రీస్తు శరీరవిషయములో చంపబడియు, ఆత్మ విషయములో బ్రతికింపబడి, పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను. 1 పేతురు 3:18*

*ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను. కొలొస్స. 1:13*

*క్రీస్తుయేసునందు మనలను ఆయనతోకూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను. ఎఫెసీ. 2:7*

దేవుని రాజ్యము కోసం పాపులను దేవుని కుమారులుగా రక్షించ శక్తి గల సువార్త ప్రకటింపబడింది (రోమా. 1:16,17; 1 పేతురు 2:24). సిలువ సంఘటనలయందును, "క్రీస్తునందున్న" దేవుని రాజ్యమందును సువార్త మనకు విశ్వాసమును పుట్టించిన యెడల, మన యొక్క **విశ్వాసమే మనలను నడిపించే శక్తి** అవుతుంది (రోమా. 10:17). దూరస్థులైన పాపులు లోకంలో జీవించే జీవనస్థాయిని గూర్చి తమ మనస్సులు మార్చు కోవటానికి అది వారిని కదిలిస్తుంది. క్రీస్తునందున్న దత్తపుత్రుల జీవనవిధానాన్ని వారిప్పుడు కోరుకుంటారు (ఎఫెసీ. 1:5). ఇది మారుమనస్సు అని పిలువబడుతుంది. మరియు దేవుని రాజ్య సువార్త ద్వారా విశ్వాసం పుట్టింపబడినప్పుడు మాత్రమే మారు మనస్సు సంభవిస్తుంది.

*ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీ కొరకు నియ మించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి. అపొ. కార్య. 3:19,20*

క్రొత్త జన్మకు సంబంధించిన ప్రక్రియలు ఇంకనూ జరుగుతూ ఉండగా, **మారు మనస్సు పొందిన పాపిని** ఇదే విశ్వాసం నేరుగా బాప్తిస్మపు నీళ్లలోనికే నడిపిస్తుంది. పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడిన అపొస్తలులు మరియు ఇతరులు అనేకుల ద్వారా ప్రకటింపబడిన సువార్త పాపులలో విశ్వాసాన్ని పుట్టించింది. బాప్తిస్మపు నీళ్లలో వారి కోసం యేసు యొక్క మరణ, సమాధి, పునరుత్థానా

లను క్రియారూపంలో పెట్టే విశ్వాస మిదే. విశ్వాసులైన పాపులు బాప్తిస్మం పొందునప్పుడు వారు **యేసుతో పాటు చనిపోవు చున్నా**మనియు, సమాధి చేయబడుచున్నామనియు, పునరుత్థానమగు చున్నామనియు నమ్ముతారు. అందుచేత వారు ఆ ప్రకారమే జరిగిస్తారు. వారి విశ్వాసం వారితో పాటు యేసును నీళ్లలో చూపక పోయిన యెడల ఏమియు సంభవింపదు. కేవలం వారు నీళ్లలో దేహాన్ని తడుపుకుంటారంతే. పాపులు "...బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడిన వారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిర"ని పౌలు చెప్పాడు (కొలొస్స. 2:12). పాపుల క్రియలు వారిని రక్షించలేవు. కాని, వారి విశ్వాసం ఆయనతో పాటు వారిని బ్రతికించునట్లు దేవుని ప్రేరేపింపగలిగిన యెడల దేవుని కార్యం చూడటానికి చాల ఆశ్చర్యకరంగా వుంటుంది (కొలస్స. 2:13). బాప్తిస్మంలో ఇది సంభవించి నదని అపొస్తలు డైన పౌలు కొలస్స. 2:9-14లోను మరియు రోమాపత్రికలోను చెప్పాడు.

*క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతుల లోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్య మందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతోకూడ సిలువవేయబడెనని యెరుగుదుము. చనిపోయినవాడు పాపవిముక్తుడని తీర్పుపొందియున్నాడు.* *రోమా. 6:3-7*

తన యొద్దకు దేవునిచే పంపబడిన సువార్తికుడు చెప్పిన దానిని ఆచరణలో పెట్టిన ఒక సువార్తికుడు పౌలు. ఏ విశ్వాసానికి అతడు విధేయుడయ్యాడో అదే విశ్వాసాన్ని పుట్టించగల సువార్తను అతడు ఆ మీదట ప్రకటించాడు (అపొ. కార్య. 22:16). పై నుండి అతడు పుట్టింప బడగలుగుటకు అనగా అతడు క్రొత్తగా జన్మించు టకు పాపక్షమాపణ పొందటం ఏకైక విధానమని అతడెరుగును. పౌలు **క్రీస్తుతో సిలువ వేయబడుటకును,** క్రీస్తును ధరించుకొనుటకును బాప్తిస్మమే మార్గమైవుంది (గలతీ. 2:20; 3:27). విశ్వాస సహితమైన బాప్తిస్మం ద్వారా ఒక అన్యుడు సహా అబ్రాహాము యొక్క కుటుంబంలో ఒక భాగం కాగలడు. అబ్రాహాము కుటుంబమే భూమిపై ఉన్న దేవుని రాజ్యం (గలతీ. 3:26-29; రోమా. 4:16,17). క్రీస్తునందుండుట అంటే ఆయన శరీరంలో ఒక అవయవంగా ఉండటమే. యేసుక్రీస్తు మరియు సిలువ సంఘటనలు మన విశ్వాసం ద్వారా బాప్తిస్మపు నీళ్లలో క్రియారూపకం అయి నపుడు. "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది అదేదనగా శరీర మాలిన్యము తీసి వేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" అని దాని విషయంలో చెప్పవచ్చును (1 పేతురు 3:21).

"దేవుని మూలముగా పుట్టింపబడే" ప్రక్రియలలోని క్రియాశీలక దృగ్విషయాన్ని లేదా సంభవాలను అభినందింప గోరిన యెడల మనం మరియొక భావనను తప్పక అర్థం చేసుకోవాలి. ఆంతర్యపురుషుడు --బాహ్యాపురుషుడు అనే భావనను మనం అర్థం చేసుకోవాలి. ఎందుకంటే, బాప్తిస్మమునకు ముందుగానీ, బాప్తిస్మము పొందే టప్పుడు గానీ, బాప్తిస్మమునకు తరువాతగానీ సంభవించే ప్రతీది ఆంతర్యపురుషునికే అనగా అసలు వ్యక్తి కే సంభవిస్తుంది (2 కొరింథీ. 4:16). పేతురు చెప్పినట్లు బాప్తిస్మం "శరీర మాలిన్యము తీసివేసేది కాదు." కానీ, తమ పాపాల్ని దేవుడిక ఎన్నడును జ్ఞాపకం చేసికొనకుండినప్పుడు మారుమనస్సు పొందిన పాపుల ఆత్మలే దేవుని విష యంలో సజీవమైనవిగా లేపబడతాయి. ఈ క్రింది లేఖనాల ప్రకారం నూతన జన్మ ప్రక్రియ పరిపూర్ణమైన తరువాత ఆంతర్యపురుషుడు లేదా మానవుని యొక్క ఆత్మ నీతివిషయంలో బ్రతికింపబడతాడు.

*మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి.* *1 పేతురు 2:24*

*క్రీస్తు మీలోనున్న యెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతివిషయమై జీవము కలిగియున్నది.* *రోమా. 8:10*

*ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.* *2 కొరింథీ. 5:21*

నవీన పురుషుడు ఇప్పుడు క్రీస్తునందు ఉన్నాడు. కానీ బాహ్య పురుషుడు ఆదాము వలె భూసంబంధి (1 కొరింథీ. 15:48). తనలో ఆత్మను యింకను కలిగి ఉండిన శరీరం బాహ్యపురుషుడుగా పిలువబడతాడు మరియు "క్రీస్తునందు" దేవుడు అనుగ్రహించుచున్న సహాయముచేత అది ఆంతర్య పురుషుని యొక్క స్వాధీనములోనికి తేబడవలసివుంది (రోమా. 6:13; 8:12,13). భౌతిక మరణము నుండి శరీరం రక్షింప బడదు. కానీ దాని నిరీక్షణ పునరుత్థానము నందు ఉన్నది (1 కొరింథీ. 15:22). యేసు రెండవ మారు వచ్చునప్పుడు ఆత్మ సంబంధ రూపంలో బాహ్య పురుషుడు లేపబడతాడు (1 కొరింథీ. 15:42-44).

దేవుని వాక్యంలో ఇప్పుడు మనం కలిగివున్న సమాచారమంతటితో నీకొదేము ఆశీర్వదింపబడి ఉండినయెడల "ఒకడు నీటి మూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనేగాని అతడు దేవుని రాజ్యంలో ప్రవేశింపలేడని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను" అని యేసు పలికిన మాటలోని భావాన్ని అతడు కూడా అర్థం చేసుకొని ఉండెడివాడే (యోహాను 3:5). కానీ అప్పటికి ఏ ఒక్కడును రెండోమారు జన్మించి ఉండలేదు. ఎందుకంటే యేసు అప్పటికి ఇంకను మరణించి ఉండలేదు. అయితే యేసు యొక్క సిలువ మరణం తరువాత దేవుని వాక్యంలోని బోధలను చాలమంది ప్రజలు అంగీకరించి, నీటిమూలంగాను ఆత్మమూలంగాను జన్మించారు. క్రొత్తజన్మకు

సంబంధించిన సత్యమిదే మరియు ఇది ఎంతో సరళమైంది. అయినప్పటికీ, ఈ సత్యం అంగీకరింపబడాలి. ఈ క్రింది లేఖనాన్ని ఆలోచించండి.

> *మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవునివాక్య మూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదరప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులగుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి.* 1 పేతురు 1:22,23

సిలువ మరియు రాజైన యేసు మొదటిగా ప్రకటింపబడ్డారు. ఈ క్రింది విధంగా విశ్వాసులు పేతురు చేత హెచ్చరింపబడ్డారు.

> *పేతురు - మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. అపొ. కార్య. 2:38*

"రెండవ మారు జన్మించుట" అనగా ఏమిటో సరిగా దానినే ఇది సంభవింప చేస్తుంది. రెండవ మారు జన్మించుట అంటే పైనుండి పుట్టింపబడుట. లేదా లేఖనాలు చెప్పినట్లుగా "రక్షణ పొందుచున్న వారిని ప్రభువు అనుదినము వారితో చేర్చుట" అవుతుంది (అపొ. కార్య. 2:47). "రక్షింపబడుట" మరియు "తిరిగి జన్మించుట" అనేవి రెండూ రెండు వేరువేరు ప్రక్రియలు కావు. అవి రెండూ ఒక్కటే ప్రక్రియ. యేసుక్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములు లేకుండా ఈ రెంటిలో ఏదీ సంభవింపదు. మరియు కేవలం భౌతిక సంఘటనగా మాత్రమే గాక నిజంగా ఆత్మీయ సంఘటనగా ఉన్న ఈ సంఘటనలో యేసుతోపాటు సంయుక్తం కానిదే ఎవనికిని వ్యక్తిగతంగా అది సంభవింపదు. సిలువ సంఘటనల్లో యేసుతోపాటు సంయుక్తం అయ్యే ఏకైక మార్గముగా నీటి బాప్తిస్మమును దేవుడు అనుగ్రహించినాడు.

> *మనము క్రీస్తుతోకూడ చనిపోయిన యెడల, ...ఆయనతోకూడ జీవించుదుమని నమ్ము చున్నాము.* రోమా. 6:8,9

## చర్చ కోసం ప్రశ్నలు

1. క్రొత్త జన్మ సంభవించుటకు దూరస్థుడైన పాపి దేవుని వాక్యాన్ని ఎంతవరకు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది?
2. మనం క్రొత్తగా జన్మించుటకు ఆధారంగా దేవుడేమి అనుగ్రహించాడు?
3. క్రొత్త జన్మ అనే ప్రక్రియ గుండా పాపిని నడిపించగల ప్రేరేపక శక్తి ఏది?
4. క్రొత్త జన్మను సంభవింపచేయు ప్రక్రియ లేవి?
5. ఏ భావంలో బాప్తిస్మం ఒక క్రియ అయింది?
6. పౌలు ఆచరించినదేమిటి?
7. బాప్తిస్మంలో సంభవించు దానిని అర్థం చేసుకోటానికి బాహ్య - ఆంతర్య పురుషుల భావన మనకెట్లు సహాయం చేస్తుంది?
8. క్రొత్త జన్మను గూర్చి యేసు చెప్పిన మాటను అర్థం చేసుకోటానికి నీకొదేముకు ఎందుకు కష్టమైంది?
9. "తిరిగి జన్మించుట" అంటే ఏమిటి?
10. రక్షింపబడాలంటే పాపులు నీళ్లలో బాప్తిస్మమును ఎందుకు తప్పక పొందాలి?